# <u>పత్రికా ప్రకటన</u>

తేది.01.08.2017.

# <u>రౌడీ, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సిలింగ్</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో అల్లర్లు, దోపిడీలు, హత్యలు, బెదిరింపులు, కిడ్నాప్, కొట్లాటలు తదితర వివిధ చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడి, సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించి నగరంలో వివిధ పోలీస్‌స్టేషన్‌లలో రౌడీషీటర్లు మరియు సస్పెక్ట్ షీటర్లుగా ఉన్న వ్యక్తులకు నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై ది.01.08.2017న ఆయా పోలీస్‌స్టేషన్ పరిధిల్లో కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించడం జరిగింది.

ఈ కౌన్సిలింగ్ ప్రక్రియలో రౌడీషీటర్లు అదే విధంగా సస్పెక్ట్ షీటర్లపై నమోదైన కేసులు, నేర ప్రవృత్తి, ప్రస్తుత జీవిన విధానం గురించి పోలీస్ అధికారులు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాత నేర ప్రవృత్తిని విడనాడి సత్‌ప్రవర్తనతో మెలగాలని, రౌడీషీటర్లు అలాగే సస్పెక్ట్ షీటర్లపై ఇప్పటికే పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించడం జరిగిందని, సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేసి, ప్రజా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను ఉపేక్షించకుండా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది.

ఈ క్రమంలో వెస్ట్‌జోన్ పరిధిలోని ఒన్‌టౌన్, టూటౌన్, భవానిపురం, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లలోని 117 మంది రౌడీషీటర్స్ మరియు సస్పెక్ట్ షీటర్లను అదుపులోనికి తీసుకుని వీరందరికి ఒన్‌టౌన్ పోలిసు స్టేషన్ నందు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో శ్రీ కాంతి రాణా టాటా ఐపిఎస్ గారు, వెస్ట్‌జోన్ ఏసిపి శ్రీ గున్నం రామకృష్ణ గారు, ఇన్‌స్పెక్టర్స్, ఎస్ఐ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

---xxx---